# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

14-3-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:15

సంచిక: 362

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఎపి మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతి

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి

వివిధ హోదాల్లో పోలీస్ శాఖలో కీలక



## హైదరాబాద్ కోటపై కాషాయ జెండా!

ఎంఐఎం ఆధిపత్యానికి చెక్

గట్టిగానే గర్జిస్తున్న బిజెపి నేత మాధవీలత

2029 ఎన్నికలే టార్గెట్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ బిజెపిలో చాలామంది ఫైర్ బ్రాండ్లు ఉన్నారు. అటువంటి వారిలో మహిళా నేత కొంపెల్ల మాధవి లత ఉన్నారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమె హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మజ్లిస్ కోటలో కాషాయ జెండా పాతాలని గట్టి ప్రయత్నమే చేశారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారు ఆమె. కానీ గట్టి వాయిస్ వినిపిస్తున్నారు

- మిగతా 2వ పేజీలో



## మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

మూసీ పేరిట రేవంత్ లూటిఫికేషన్‌కు వ్యతిరేకం

సిఎం రేవంత్‌కు హరీష్ రావు ప్రశ్నలు





## గ్యాస్ బండపై రాజకీయ సెగలు

వంటగదిలోని గ్యాస్ పొయ్యిలు.. ఇప్పుడు రాజకీయ సెగలను వెదజల్లుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధం వల్ల అంతర్జాతీయంగా చమురు రవాణా అస్తవ్యస్తం కావడం భారత్‌లో గ్యాస్ సంక్షోభానికి దారితీసింది. అయితే, ఈ ఇబ్బందులకు కేంద్రం బాధ్యత వహించాలని రాష్ట్రాలు, రాష్ట్రాల పట్టించుకోలేని తనం వల్లే ఈ పరిస్థితి అని కేంద్రం పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ.. దేశంలో గ్యాస్ కొరత లేదని ప్రకటించారు. క్షేత్ర స్థాయిలో మాత్రం సామాన్యుడికి సిలిండర్ అందడం ఒక ప్రహసనంగా మారింది.

### పశ్చిమాసియా యుద్ధంతో చమురు రవాణాపై దెబ్బ

### భారత్‌లో నెలకొన్న గ్యాస్ సంక్షోభం

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర నిందారోపణలు

దేశంలో గ్యాస్ కొరత లేదన్న కేంద్ర పెట్రోలియం మంత్రి

కేంద్రం మాటలకు, చేతలకు పొంతనలేదన్న రాష్ట్రం

ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న ఉత్తమ్

(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ.. దేశంలో గ్యాస్ కొరతపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో సిలిండర్ల కొరత లేదని, కేవలం యుద్ధం వస్తుందనే భయంతో ప్రజలు ముందస్తుగా ఎక్కువ మొత్తంలో బుక్ చేసుకోవడం వల్లే ఈ తాత్కాలిక షాటేజీ కనిపిస్తోందని అన్నారు. 'గ్యాస్ సరఫరాలో అక్రమాలకు పాల్పడకుండా చూసుకోవాల్సిన

- మిగతా 2వ పేజీలోమిగతా 2వ పేజీలో

## మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం

అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది


ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం

వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు

నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు

మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?

మూసీ ఇన్వెస్ట్స్' కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు.



## ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు

గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

కూలిన అమెరికా ఈఫ్యూయలింగ్ విమానం

ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా

తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్..తోసిపుచ్చిన అగ్రరాజ్యం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** అమెరికా, ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి.

2లో


## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం

సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

2లో



## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ

కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**గువాహటి,(క్రైమ్ మిర్రర్):** అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు.

## రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు

పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు తరలింపు

అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో ఏటా 20వేలు జమ

సూరంపల్లిలో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ. 6 వేలు ఇస్తున్నామన్నారు. రైతు ఖాతాలో

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

డిమాండ్లతో కూడిన నోటీస్ ఇచ్చిన జెఎసి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్



## మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు మూసి బ్యూటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 8 సూటి ప్రశ్నలు సంధించారు. వీటికి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి మూసి బ్యూటిఫికేషన్‌పై ప్రెజంటేషన్ ఇస్తున్న సందర్భంగా మొదట తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, మూసీ పేరిట రేవంతు చేస్తున్న లూటిఫికేషన్ కు మాత్రమే వ్యతిరేకమని ,సుందరీకరణ పేరిట వేలాది మందిని నిరాశ్రయులుగా చేస్తుండటానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో మొదట మూసీ బ్యూటీఫికేషన్ కు శ్రీకారం చుట్టామని, రూ. 4వేల కోట్లతో 32 ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, గోదావరి నీళ్లను తెచ్చి మూసీలో పోసీ శుద్ది చేయాలనీ ప్రణాళికలు వేశామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకు వస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ది పథంలో నడిపిస్తే.. రేవంతు తన తుగ్లక్ పాలనతో అధోగతి పాలు చేస్తున్నడని దుయ్యబట్టారు. . ఒకసారి మూసీ సుందరీకరణ అంటడు, మరోసారి మూసీ ప్రక్షాళన అంటడు, ఇంకోసారి మూసీ పునరుజ్జీవం అంటడు. పూటకో పేరు మార్చుతూ, రోజుకో చోట ప్రజల ఇండ్లు కూల్చే హక్కు మీకు ఎవరు ఇచ్చారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన మీద చిత్తశుద్ది ఉన్న వారెవరు మొదలు మొదలే పేదల ఇండ్ల మీద పడరు . వికారాబాద్ నుంచి ఇక్కడి వరకు మురుగు నీటిని ఆపకుండా ప్రక్షాళన ఎలా చేస్తవు ? అంటూ నిలదీశారు. ఖజానా ఖాళీ అంటూనే, లక్షా 50వేల కోట్లకు టెండర్ పెట్టాడని విమర్శించారు. మూసీని బాగు చేయలనే చిత్తశుద్ది ఉంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి అభిప్రాయాలు తీసుకోవాలని, ÷వ్ స్టార్ హోటల్లలో, నీ జూబ్లీ హిల్స్ ప్యాలెస్ లో ఏసీల్లో కూర్చొని కాగితాలు తిరగేస్తే ఏం ప్రయోజనమని ప్రశ్నించారు.

# గ్యాస్ బండపై రాజకీయ సెగలు

గ్యాస్ బండపై బాధ్యత రాష్ట్రాలదే' అని ఆయన చురకలు అంటించారు. అంటే, బ్లాక్ మార్కెట్ ను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని కేంద్రం పరోక్షంగా నిలదీస్తోంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్రంపై నిప్పులు చెరిగారు. కేంద్రం చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు పొంతన లేదని విమర్శించారు. తెలంగాణకు గ్యాస్ కోటాను పెంచాలని, సరఫరాలో ఉన్న అడ్డంకులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలపై కూడా కేంద్రాన్ని నిలదీస్తూ, సామాన్యుడిపై భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీని పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది.

**రాష్ట్రాలకు తలతొప్పిగా షరతులు..**

రాజకీయంగా విమర్శలు ఎలా ఉన్నా, వాస్తవానికి గ్యాస్ ధరలు, సరఫరాలో ఉన్న షరతులు రాష్ట్రాలకు తలనొప్పిగా మారాయి. కేంద్రం సరఫరా పెంచాలని రాష్ట్రాలు కోరుతుంటే, నిల్వలను సక్రమంగా నిర్వహించాలని కేంద్రం సూచిస్తోంది. మధ్యలో సామాన్య ప్రజలు మాత్రం బుకింగ్స్ పెండింగ్‌లో ఉండడం చూసి ఆందోళన చెందుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద అక్రమ నిల్వలు పెరగడం, కమర్షియల్ సిలిండర్ల కోసం డొమెస్టిక్ గ్యాస్ ను వాడటం వంటివి ఈ సంక్షోభాన్ని మరింత పెంచుతున్నాయి. వంట గ్యాస్ అనేది రాజకీయం చేసే వస్తువు కాదు.. అది ప్రతి ఇంటి అవసరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర ఆరోపణలు పక్కన పెట్టి, సమన్వయంతో పని చేయాల్సిన సమయం ఇది. అక్రమ రవాణాను అడ్డుకోవడానికి రాష్ట్రాలు కఠినంగా వ్యవహరించాలి, అదే సమయంలో సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా కేంద్రం చూడాలి. ప్రజలు కూడా అనవసరంగా భయపడి భారీగా బుకింగ్స్ చేయకుండా, తమ అవసరానికి తగ్గట్టుగా వ్యవహరిస్తే ఈ కృత్రిమ కొరతను అధిగమించవచ్చు.

**ఆందోళన అవసరంలేదు.. ఉత్తమ్**

రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందని జరుగుతున్న ప్రచారంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో కావలసినంత గ్యాస్ ఉందని, జనాలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు.జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చేయాలంటూ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందని జరుగుతున్న ప్రచారం అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రాష్ట్రంలో కావాల్సినంత గ్యాస్ ఉందని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. గ్యాస్ సరఫరాలో గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థల పాటు ప్రభుత్వ సంస్థలు, ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్… ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హార్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది.

## రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఏటా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. కేంద్రం రూ. 6 వేలు ఇస్తే.. మేం రూ.14 వేలు ఇస్తున్నామని చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని సూరంపల్లిలో అన్నదాత సుఖీభవ, పీఎం సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని.. రైతుల ఖాతాల్లోకి ఈ పథకానికి సంబంధించిన నిధులు విడుదల చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రైతులు సైతం టెక్నాలజీ అందిపుచ్చుకుం టున్నారన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు సమయానికి సాగునీరు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపామని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ అసోంలో ఉండి దేశంలోని రైతులందరి ఖాతాల్లో నగదు వేశారని.. ఇది టెక్నాలజీకి ఉండే మహిమ అని వివరించారు. అదే సమయంలో కేంద్రం ఇవ్వాల్సిన నగదు అక్కడ విడుదల చేస్తే.. మనం ఇక్కడ విడుదల చేశామని సీఎం చెప్పారు. అవన్నీ మీ ఖాతాల్లో ఇప్పుడు పరిశీలించుకునే పరిస్థితికి వచ్చిందంటే.. టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుందో మీరందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్ళీ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంతోపాటు రైతుల్ని పూర్తిగా ఆదుకుంటామని మాట ఇచ్చామని చెప్పారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఇంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పాటయ్యామని సీఎం చంద్రబాబు వివరించారు. గడిచిన ప్రభుత్వం ఏ విధంగా దగా చేసిందనే విషయాలు కూడా మనం ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ?ఈ రోజు మూడో విడతలో 46,85000 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు డిపాజిట్ చేస్తున్నామని తెలిపారు. అటు కేంద్రం కానీ.. ఇటు రాష్ట్రం కానీ కలిపి మొత్తం రూ. 20 వేల అందిస్తున్నామన్నారు. ఈ విషయం రైతులందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.

# హైదరాబాద్ కోటపై కాషాయ జెండా!

(మొదటి పేజీ తరువాయి)

భారతీయ జనతా పార్టీ తరఫున. తాజాగా ఎంఐఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడానికి తప్పుపట్టారు. తన ఆసుపత్రి పరిధిలో ఫ్లెక్సీలు కట్టడాన్ని తప్పుపడుతూ చించేశారు. ఇఫ్తార్ అంటే అర్థం మార్చేశారని.. ఆకలితో అలమటించే పేదలకు కడుపు నింపాలని... ఆడంబరాలకు పోవద్దని ఎంఐఎం నేతలకు హితవు పలికారు. అయితే ఆమె దూకుడు చూస్తుంటే మాత్రం వచ్చే ఎన్నికల్లో సత్తా చాటే ఎందుకే నన్ను కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**బలమైన మహిళా నేత..**

కొంపెల్ల మాధవి లత హైదరాబాదులో ప్రముఖ హాస్పిటల్ లో ఒకటైన విరంచి ఆసుపత్రికి చైర్మన్. బలమైన హిందూ భావాలను పుణికిపుచ్చుకున్న మహిళా నేత. నగరంలో అనేక హిందూ మత కార్యక్రమాల్లో పాల్గొంటూ.. ఎన్నో పరోపకారాలు చేస్తూ వచ్చారు. హైదరాబాద్ పాతబస్తీలో పుట్టి పెరిగిన మాధవి లత నిజాం కాలేజీలో బ్యాచిలర్ డిగ్రీ.. కోటి ఉమెన్స్ కాలేజీలో పొలిటికల్ సైన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. చదువుకునే రోజుల్లో ఆమె ఎన్సిసి క్యాడేట్. ఆ సమయంలో మంచి గాయనిగా, భరతనాట్య కళాకారునిగా గుర్తింపు పొందారు. సుమారు 100కు పైగా నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. లోపాముద్ర చారిటబుల్ ట్రస్ట్, లతా మా ఫౌండేషన్ ద్వారా విపరీతమైన సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. పిల్లల పెంపకం, సనాతన సంప్రదాయాలపై మంచి పట్టున్న మహిళ. పలు ఇంటర్వ్యూలో సైతం వీటిపై అవగాహన కల్పించేవారు. కరోనా కష్టకాలంలో భాగ్యనగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అత్యంత దగ్గర అయ్యారు.

**ఎంఐఎం అప్రతిహాస విజయం..**

హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గం ఎంఐఎం కు కంచుకోట. 1984 నుంచి 2004 మధ్య సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ ఆరుసార్లు ఎంపీగా గెలిచి రికార్డు సృష్టించారు. 2004, 2009,2014,2019 ఎన్నికల్లో అసదుద్దీన్ గెలుస్తూ వచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎంఐఎం కు చెక్ పెట్టాలని చూసింది భారతీయ జనతా పార్టీ. బలమైన మహిళా నేతగా భావిస్తూ మాధవి లతను బరిలో దించింది. త్రిముఖ పోటీలో గట్టిగానే పోరాటం చేశారు మాధవి లత. కానీ ఫలితం మరోసారి ఎంఐఎం కు చిక్కింది. అందుకే ఈసారి ఛాన్స్ ఇవ్వకూడదని భావిస్తున్నారు మాధవి లత. 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఏ చిన్న అవకాశం వచ్చినా జారవిడుచుకోవడం లేదు మాధవి లత.

**ఫ్లెక్సీల చించివేత..**

హైదరాబాదులో రంజాన్ ఇఫ్తార్ విందులు ఇప్పుడు రాజకీయ వేడిని రాజేస్తున్నాయి. బంజారాహిల్స్ లోని విరించి ఆసుపత్రి సమీపంలో ఎంఐఎం నాయకులు ఏర్పాటు చేసిన సామూహిక ఇఫ్తార్ విందు ఫ్లెక్సీలను బిజెపి మహిళా నేత మాధవి లత స్వయంగా చించేసారు. అయితే ఇలా ఫ్లెక్సీలు చించేసేందుకు ఎంతో ధైర్యం ఉండాలి. కానీ ఎక్కడ వెనక్కి తగ్గలేదు మాధవి లత. ఆమె దూకుడు చూస్తుంటే మాత్రం మూడేళ్లలో ఎంఐఎం ను కూకటి వేళ్ళతో పెకిలించాలన్న కసి కనిపిస్తోంది. మరి ఆమె ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి.

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరార్ఝూర్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు.

## ఎపి మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్. జె. దొర మరణించారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నారు. అనంతరం ఇంటికి తిరిగి వెళ్లారు. ఇంట్లో బాత్‌రూమ్‌లో ఆయన పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. 1965 ఐపీఎస్ బ్యాచ్ అధికారి హెచ్.జె.దొర.1996 నుంచి 2002 వరకు ఉమ్మడి ఏపీ డీజీపీగా దొర విధులు నిర్వహించారు. ఈ సమయంలో ఉమ్మడి ఏపీలో నక్సలైట్లను అణిచి వేయడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే సీఐఎస్ఎఫ్ డీజీగా, విజిలెన్స్ కమిషనర్‌గా సైతం దొర పని చేశారు.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే పక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 14-3-2026


# రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంకుస్థాపన ఆనందంలో గ్రామస్థులు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మునుగోడు మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డు నిర్మాణ ,అబివృద్ధి పనులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.. మండలంలోని చల్మెడ నుండి బోత్తలగూడెం వరకు కోటి 70 లక్షల రూ ,కల్వకుంట్ల నుండి కొండాపురం వెంకటేశ్వర నగర్ వరకు మూడు కోట్ల రూ, మునుగోడు మండల కేంద్రంలోని చండూర్ రోడ్డు ఆర్ అండ్ బి రోడ్డు నుండి దుబ్బగాలవ వరకు 85 లక్షల రూ, చండూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి లక్ష్మీదేవి గూడెం వరకు కోటి 50 లక్షల రూ, చండూర్ రోడ్డు ఆర్ అండ్ బి నుండి సోలిపురం వరకు మూడు కోట్ల 85 లక్షల వ్యయంతో,దుబ్బగాలువ గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం.కిష్టాపురం రోడ్డు నుండి ఏలగల గూడం వరకు నాలుగు కోట్ల 50 లక్షల వ్యయంతో, కచలాపురం కిస్టాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చిట్యాల మండలం చిన్నకాపర్తి వరకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న రోడ్డు నిర్మాణ అబివృద్ధి పనులను ప్రారంభించారు.గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు..పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు..వివిధ శాఖల అధికారులు,సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు..

# శ్రీవెంకటేశ్వర కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత దంపతులు శుక్రవారం రోజున పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య-బీర్ల అనిత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, సాంప్రదాయాలను మరింత బలపరుస్తాయని అన్నారు. భక్తి భావంతో నిర్వహించే దేవాలయ ఉత్సవాలు ప్రజల్లో సత్సంకల్పాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా లైఫ్ లైన్ ఫౌండేషన్ రంజాన్ రేషన్ కిట్ల పంపిణీ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని నిరుపేద కుటుంబాలకు లైఫ్ లైన్ ఫౌండేషన్ తమ ఉదారతను చాటుకుంది. నగరంలోని 14వ డివిజన్ పరిధిలో ఉన్న గొల్లగూడెం మరియు రాజన్నపేట కాలనీలలో నివసిస్తున్న నిరుపేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జానీమియా మాట్లాడుతూ పండుగ వేళ ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో తమ సంస్థ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్లు షేక్ నజీరుద్దీన్ షేక్ గౌస్ మియా షేక్ నజీర్ షేక్ కన్నం సాహెబ్ షేక్ చిన్న జానీ మియా షేక్ షరీఫ్ ఇమామ్ మదర్ సాహెబ్ జానిమియా ఇమ్రాన్ తదితరులు పాల్గొని పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. తమకు రేషన్ కిట్లు అందజేసినందుకు కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ముస్లిం మైనారిటీలకు బీర్ల ఫౌండేషన్ తరపున రంజాన్ తోఫాను పంపిణి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఫౌండేషన్ నిర్వాహకులు



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులకు ప్రభుత్వ విప్ ఆలేరు నియోజక వర్గ శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత అయిలయ్య పంపిణి చేస్తున్న రంజాన్ తోఫా కానుకలను ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జేఎవెస్ గార్డెన్ ఒ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,తాజా మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మరియు ఫౌండేషన్ ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య, స్థానిక మండల ముస్లిం మైనారిటీ సోదర సోదరీ మణులకు రంజాన్ తోఫా కానుకలను శుక్రవారం రోజున పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మార్కెట్ డైరెక్టర్ పాశం వినోద వెంకట్ రెడ్డి, మండల మత్స్య కార్మిక శాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్య భాస్కర్,నాయకులు, స్థానిక వార్డు సభ్యులు కొంగరి పుష్పలత పరుశరాం,నోముల రజిత యాదగిరి,రంగ సంధ్యారాణి శ్రీనివాస్,కూరెళ్ల అనిల్,గుండెగాని ఐలయ్య గౌడ్,పైళ్ల దామోదర్ రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్,భాస్కర్, ఉగ్గె నరేష్,మురళి,మైనారిటీ నాయకులు ఎండీ కరీమోద్దీన్, మజీద్,అజీమొద్దీన్,జమాల్, ఆఫ్జల్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరెగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**చౌటుప్పల్, మార్చి 13, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా రావడం పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా తనుశ్రీ, సీఎం గా వరుణ్ తేజ్, డిప్యూటీ సీఎం గా సోను, హోం శాఖ మంత్రిగా వర్షిని, విద్యాశాఖ మంత్రిగా ప్రణవి, కలెక్టర్ గా మనస్వి, అడిషనల్ కలెక్టర్ గా హేమశ్రీ, జిల్లా విద్యాధికారిగా వర్షిక, డిప్యూటీ డి ఈ ఓ గా నక్షత్ర, ఎంపీపీ గా సాత్విక్ గౌడ్, సర్పంచ్ గా మణి, ఎంపీడీఓ గా హనీ, ఎమ్మార్వో గా మనస్విని, కాంప్లెక్స్ హెచ్ఎం గా యశ్వంత్, పాఠశాల చైర్మన్ గా శ్రావణి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి చాలా చక్కగా చదువుకోవాలని, కష్టపడి చదివి భవిష్యత్తులో అధికారులుగా, టీచర్లుగా, డాక్టర్లుగా, లాయర్లుగా, ఇంజనీర్లుగా,రాజకీయ నాయకులుగా అనేక రంగాలలో స్థిరపడి పాఠశాలకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సిహెచ్ కవిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు యం. లింగస్వామి, పార్వతీ, భాగ్య రేఖ, జ్యోతి, బాలమణి, శ్రీలత, అంగన్వాడీ టీచర్లు మంజుల, సునీత, అంగన్వాడి ఆయాలు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అడుగంటుతున్న నీళ్లు ఎండుతున్న పోలాలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం):** మండలంలోని గ్రామాల్లో అడుగంటుతున్న నీళ్ల ఎండుతున్న పంట పోలాలు. నీళ్లు పంట పోలాలకు సరిపడా లేకుండా పోవడంతో రైతులు ట్యాంకర్ల ద్వారా పంట పోలాలకు పోయిస్తున్నారు. కొందరు రైతులు బోరు బండ్ల ద్వారా బోరు బావులను తవ్వకాలు జరుపుతున్నారు. అయినను నీళ్లు బోరు బావుల్లో పడిన దాకలాలు లేవని రైతులు దిగులుగా తమ అసహాయతను వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం రోజు తిమ్మాపురం గ్రామంలోని యాపల బావి వద్ద రైతు యాస నవీన్ రెడ్డి 500 ఫీట్లు బోరు వేసి న మొత్తం బండనే వచ్చింది అని అన్నారు. నోటికాడికి వచ్చిన పంట నీళ్లు లేకుండా ఎండిపోతుందనీ తన బాధను వ్యక్తం చేశారు. మరో రైతు కోమిరెల్లి వెంకట్ రెడ్డి బోర్లలో నీళ్లు పంట వేసే కాలంలో బోర్లలో నీళ్లు నిండుగా ఉండటంతో వరి పంట వేయటమైంది అని పంట చేతి కోచ్చే టైమ్ లో కొన్ని బోర్లు ఎండిపోయి కొన్ని బోర్లలో నీళ్లు చాల వరకు తగ్గిపోవడంతో పోలానికి ట్యాంకర్ల ద్వారా నీళ్లు తోలిస్తున్నామని అన్నారు.ట్యాంకర్ నీళ్లకు వేయ్యి రూపాయలు ఖర్చు అవుతున్నది. నీళ్లు ఇచ్చిన వారికి పంటకు సరిపడా నీరును సమకూర్చిన వారికి ఇరవై నుంచి ముప్పై వేలు అవుతున్నదనీ పంట కోతకు వచ్చి కోసిన పంటను మార్కెట్ల అమ్మితే రైతులకు మిగిలేది ఏమిలేదు అని వాపోయారు. దున్నకానికి, నాట్లు వేసినదానికి,దుక్కి మందులు తెగుళ్ల మందులకు, ట్యాంకర్ ఖర్చులు,నీళ్లు ఇచ్చిన వారికి ఇచ్చేది, కోసినందుకు అన్ని పోను రైతులకు మిగిలేది ఏమిలేదు. ఏమిచెయ్యాలో తెలియటంలేదని రైతులు బాధతప్త హృదయంతో ఆవేదన చెందుతున్నారు.భూమిలోని నీళ్లు త్వరత్వరగా తగ్గిపోయినవీ నీళ్ల లేవల్ తగ్గిపోవటం వలన ఈ పరిస్థితులు నెలకొన్నాయి అని అన్నారు. ప్రభుత్వ రైతులను అదుకోవాలని కోరుతున్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయి : సిద్ధల బీరప్ప



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో విద్యా సంవత్సర నివేదికను ఏలుసియం పేరుతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వారి వారి మేధస్సుకు తగ్గట్టుగా తరగతుల వారీగా ప్రత్యక్ష విజ్ఞాన ప్రదర్శన చేశారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు క్రీడోను, ప్రైమరీ విద్యార్థులు క్రిసలీస్ సాగిన ప్రదర్శన చూపరులను అమితంగా ఆకర్షించింది. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న చాలా విషయాలను స్టేజి పై ప్రదర్శించి విద్యావేత్తల హృదయాలను దోచుకున్నారు. లార్డ్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞానం, వైజ్ఞానిక, సాంకేతిక సామర్థ్యం ప్రయోగాత్మాకంగా నేర్చుకోవడం ప్రతి విద్యార్థికి అత్యంత ఆవశ్యమని, విద్యార్థులందరూ విద్యలో రాణించాలని కోరారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీశ్ కుమార్ తో కలిసి లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి వైజ్ఞానిక, సాంకేతిక ప్రపంచంలో నిమగ్నమైన చిన్నారులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరీ పంపిణీ

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులకు, అండగా నిలవాలనే ఉద్దేశంతో మర్రిగూడ మండల కేంద్రంలోని, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులకు, మునుగోడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్, ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థినులకు ఇబ్బంది కలగకుండా, ఈ వితరణ చేయడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, సాయి తేజ, పూర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైదర్‌గూడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి




గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. హైదర్‌గూడలో బస్తీ ప్రజల పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పర్యటించారు. శ్రీ ప్రణవ భక్త సమాజం ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి కుమ్మరి బస్తీ మీదుగా బాదాం చెట్టు నుంచి ఇటు రజక బస్తీ మీదుగా పబ్బతి బాలాంజనేయ స్వామి గుడి వరకు డ్రైనేజీ లైన్‌కు అవుట్ లెట్ చూపించకుండా డ్రైనేజీ వాటర్‌ను ఓపెన్ నాలాకు కలిపారన్నారు. దాని వల్ల రావుల గండయ్య, రావుల కిష్టయ్య ఇంట్లోకి, సింగారపు బజరంగ్‌రెడ్డి, నవారు శ్రీపాల్‌రెడ్డి, బంటు నర్సింగ్‌రావు ఇళ్లలోకి డ్రైనేజీ వాటర్ రివర్స్ కొడుతున్నాయన్నారు. ప్రణవ భక్త సమాజం నుంచి బాదం చెట్టు, ఆక్సిస్ బ్యాంకు ఏటిఎం వరకు రౌండ్ మ్యాన్ హోల్ కవర్‌లు పగిలిపోయి పాదాచారులకు వాహనాదారులకు ప్రమాదకరంంగా ఉన్నాయన్నారు. పాఠశాలల విద్యార్థులు, వృద్ధులకు రహదారి వెంబడి నడుస్తూ అందులో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దాని వలన విపరీతమైన దుర్గంధం వాస దోమలబాధ కూడా ఉనానయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన తాత్కలిక పనులు మాత్రమే చేస్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం చూపించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబాద విజయ్‌కుమార్, కుక్కునూరి కిరణ్‌చారి, కె.యశ్వంత్‌రెడ్డి, జి.అభిలేష్, సింగాపురం భజరంగ్‌రెడ్డి, బంటు నర్సింగ్‌రావు, చెట్టిగారి రాజ్‌కుమార్, కాకులారం రవీందర్, సింగారపు శ్రీలత, సన్నీవెల్లి చిట్టి శివరత్నం, రావుల సుశీల, బండమీది నారాయణ, రావుల రాఘవేందర్, సనివెల్లి విశేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిభిరం నిర్వహణ




**గండిపేట(క్రైం మిర్రర్):** ఆర్‌బివిఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో శుక్రవారం మహిళల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని క్యాన్సర్ స్క్రీనింగ్ శిభిరం నిర్వహించార. ఈ కార్యక్రమాన్ని గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో అకాడమీ మెడికల్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ శిభిరాన్ని అకాడమీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళల్లో క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, నివారణ చర్యలను ప్రొత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్(సర్వికల్ క్యాన్సర్) కేసులను దృష్టిలో ఉంచుకొని అర్హులైన మహిళలకు ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో మహిళా పోలీస్ అధికారులు, మహిళా హోం గార్డులు, అలాగే అకాడమీ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులైన మహిళలుపాల్గొన్నారు. వివాహిత మహిళలు 25--65 సంవత్సరాల వయస్సు గల వారికి పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించగా, 40--65 సంవత్సరాల వయస్సు గల మహిళలకు మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 100 మంది మహిళలు ఈ శిభిరంలో పాల్గొన్నారు. అందులో 40 మంది మామోగ్రఫీ పరీక్ష చేయించుకోగా 66 మంది పాప్ స్మియర్ పరీక్షలు చేయించుకున్నారు. అకాడమీ ప్రాంగణంలోనే ఈ ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించడం వల్ల మహిళలకు పరీక్షలు సులభంగా అందుబాటులోకి వచ్చాయని పాల్గొన్న మహిళలు ఆనందం వ్యక్తం చేసూ అకాడమీ యాజమాన్యనికి , నిర్వాహకులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు కె.ఆర్.కె.ప్రసాద్, మధుకరస్వామి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులు, అకాడమీ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు ఆహార కల్తీ కేసుల నమోదు

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు ఆహార కల్తీ కేసులను నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలాపూర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ కలీం సయ్యద్ నఖీ(48) పిల్లర్ నెంబర్ 127 వద్ద మొఘల్స్ బావర్చి హోటల్‌ను నిర్వహిస్తున్నాడు. ఇందులో మాంసం పదార్థాలతో పాటు అపరిశుభ్రమైన, అసురక్షితమైన, చాలా కాలం నిల్వ ఉంచిన ఆహారాన్ని వినియోగదారులకు విక్రయిస్తున్నారని మానవ ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని ఫిర్యాదు అందడంతో ఆహార భద్రతా సిబ్బందితో పాటు వెళ్లడానికి సమయం లేకపోవడ, ఏదైనా ఆలస్యం నిందితుడు అదృశ్యం కావడానికి లేదా భౌతిక వస్తువులు తరలించడానికి దారితీయవచ్చునని తనిఖీలు చేపట్టామన్నా రు. చికెన్ గ్రేవీ, బియ్యం, చికెన్, మటన్, తరిగిన కూరగాయలు ప్లాస్టిక్ బకెట్లు, స్టీల్ గిన్నెలలో డీప్ ఫ్రీజర్‌ల లోపల అపరిశుభ్రమైన, అసురక్షిత వాతావరణంలో నిల్వ ఉంచినట్లు కనుగొనడం జరిగింది. చాలా ఆహార పదార్థాలు గడ్డకట్టినవి, ఫంగస్ బారిన పడినవి, కుళ్లిపోయినవి, చెడిపోయినవి, అవి చాలా రోజులుగా నిల్వ ఉంచబడ్డాయని సూచిస్తున్నాయన్నారు. ఎన్ఎంగూడ ప్రాంతంలో అశోక్ సైని(33) బాలాజీ ధాబా టైటానియం అనే రెస్టారెంట్‌లో సైతం పోలీసులు తనిఖీలు చేపట్టారు. అందులో తరిగిన క్యారెట్, బీన్స్, కాలీఫ్లవర్, వెల్లుల్లి, పుట్టగొడుగులనుప్లాస్టిక్ బకెట్లు, స్టీల్ గిన్నెలలో డీప్ ఫ్రీజర్లలో అపరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేసినట్లు కనుగొనబడిందన్నారు. చాలా వస్తువులు స్తంభింపజేసి, కుల్లిపోయి, చెడిపోయి ఉన్నాయన్నారు. ఇవి చాలా రోజులుగా నిల్వ ఉన్నాయని సూచిస్తున్నాయన్నారు. ఎలుకలు, పిల్లులు తరచుగా ప్రాంగణంలో తిరుగుతున్నాయని దీని వల్ల ఆహారం తినే వినియోగదారులకు ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉందని కూడా గమనించబడ్డాయి. ఎంఎంపహాడీ ఎక్స్ రోడ్స్ ప్రాంతంలో మొహమ్మద్ తాహెర్ ఖురేషి(42) షాహి కళ్యాణి బిర్యానీ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. ఇందులో సైతం పోలీసులు తనిఖీలు చేసి మానవ ప్రాణాలకు హాని కలిగించే అపరిశుభ్రమైన సురక్షితం కానీ, చాలా కాలంగా నిల్వ ఉంచిన ఆహారాన్ని వినియోగదారులకు విక్రయిస్తుందని గుర్తించారు. ఈ మేరకు కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కల్తీ పదర్థాలతో అల్లంవెల్లుల్లి పేస్ట్? తయారీ కేంద్రాలపై పోలీసుల దాడి




**గండిపేట(క్రైం మిర్రర్):** కల్తీ పదార్థాలతో అల్లంవెల్లులి పేస్ట్? తయారు చేస్తున్న ఇళ్లపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దాడులు చేశారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై పైడినాయుడు తెలిపిన వివరాల ప్రకారం శాస్త్రీపురంలోని బాబా కాంట ప్రాంతంలోని ఓ ఇంట్లో, ఉడ్డంగడ్డలోని రైల్వే ట్రాక్ పక్కన గల ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా అపరిశుభ్రమైన ప్రదేశంలో కల్తీ పదార్థాలతో అల్లం వెల్లులి పేస్ట్?ను తయారు చేస్తున్నారు. నమ్మదగిన సమాచారంతో అక్కడికి వెఎల్లి తనిఖీలు చేయగా అనుమానం రాకుండా నాసిరకం అల్లం, వెల్లుల్లి తీసుకువచ్చి దానిలో ఉప్పు కెమికల్స్?, అల్లం పేస్ట్? తిక్‌నెస్ రావడానికి కెమికల్ పౌడర్ కలిపి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అపరిశుభ్రమైన ప్రదేశంలో అల్లంవెల్లుల్లి పేస్ట్?ను తయారు చేస్తున్నారన్నారు. బహదూర్‌పురాకు ఎందిన అబ్దుల్ ఆలాం(25), అబిడ్స్?కు చెందిన జాసాని దిల్‌బార్ ఆలీ (46)లను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి గార్లిక్ అండ్ పేస్ట్? 1800 కేజీలు, అంతంగుమ్ రెండు కేజీలు, టైటానియం డి ఓక్సైడ్ రెండు కేజీలు, అజంటా సింథటిక్ పుడ్ కలర్-లెమన్ ఎల్లో, ప్యాకింగ్ మిషన్స్? ఏడు, గ్రైండింగ్ మిషన్స్? మూడు, వెయింటింగ్ మిషన్స్? రెండును స్వాధీనం చేసుకున్నారు. పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## అత్తాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ సమ్మయ్య

గండిపేట(క్రైం మిర్రర్): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అత్తాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ సమ్మయ్య తెలిపారు. ప్రతి రెండవ శనివారం, ఆదివారం ఈ వెస్ట్ కలెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అత్తాపూర్ డివిజన్‌లో శివాలయం టెంపుల్ వద్ద ఉన్న వార్డు ఆఫీస్ ప్రాంతంలో, హైదర్‌గూడ డివిజన్‌లో గాంధీ విగ్రహం ప్రాంతంలోని వార్డు ఆఫీస్ ప్రాంతంలో, సులేమాన్‌నగర్ డివిజన్‌లో చింతల్‌మెట్ ఎంపీపీఎస్ స్కూల్ ప్రాంతంలో, శాస్త్రీపురం డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీహాల్, కాటేదాన్ డివిజన్‌లో వార్డు ఆఫీస్ మైఫిల్ హోటల్ బస్టాప్ ప్రాంతంలో, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని టీఎన్‌జీవోస్ కాలనీ మోడల్ మార్కెట్ వార్డు ఆఫీస్ ప్రాంతంలో ఈ వేస్ట్ కలెక్షన్ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 13: నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంఈఓ, ఉపాధ్యాయులుగా చిన్నారులు తమ పాత్రలను సమర్థంగా పోషిస్తూ కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ మాట్లాడుతూ..విలువలతో కూడిన నైతిక విద్య వికాసం కోసం శ్రీ సరస్వతి విద్యా నిలయాలు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. విద్యతోపాటు సమాజ సేవ, కుటుంబాలతో సమన్వయం, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వికాసానికి పాఠశాల పునాది వేస్తోందన్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. అనంతరం వివిధ వేషధారణల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ముఖ్యమంత్రిగా తల్లం అకుల్, విద్యాశాఖ మంత్రిగా రిషిక, కలెక్టర్‌గా తల్లం మహదేవ్, డీఈఓగా శివమాన్ సింగ్, ఎంఈఓగా హాసినిలు తమ పాత్రలను చక్కగా పోషించారు. ఈ కార్యక్రమంలో మాతాజీలు నాగమణి, స్వాతి, మానస, శ్రావణి, జయ, నాగలక్ష్మి, సత్యవతి, పార్వతి, పాఠశాల కార్యాలయ ప్రముఖ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా బీఆర్ఎస్ పోరాడుతుంది: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**గండిపేట(క్రైం మిర్రర్): :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అగ్రికల్చర్ యూనివర్సిటీగా చేరుకొని విద్యార్థులు స్కాలర్ షిప్,స్టైఫండ్ కోసం నిర్వహిస్తున్న నిరసనకు మద్దతు తెలపడం జరిగిందని టిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్షిప్లు రావడంలేదని, స్టైఫండ్ కూడా రాకపోవడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్య, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి విద్యార్థులకు రావలసిన 45 లక్షల రూపాయల స్టైఫండ్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు అధికారులు పిల్లలైనా విద్యార్థుల ఒక్క లాగా పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మరొక లాగా చూస్తున్నారని అన్నారు.



# మొల్లమాంబకు నివాళు అర్పించిన కుమ్మరి సంఘం

## మొల్లమాంబ జయంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను కుమ్మరి సంఘం ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని మొదటగా ఆలేరు బస్టాండ్ ముందు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆమె తెలుగు సాహిత్యానికి అందించిన విశేష సేవలను స్మరించుకుంటూ ఆమె రచనలు,సామాజిక ఆలోచనలను కొనియాడారు. మొల్లమాంబ తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి నేటి తరం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.అనంతరం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.రోగుల ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ సంఘం సభ్యులు వారికి ధైర్యం చెప్పి పరామర్శించారు.ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.సమాజ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,జిల్లా మీడియా విభాగం అధ్యక్షులు గంగదారి శ్రావణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్,కొరుటూరి బిక్షపతి,గంగాధరి ఇస్తారి, కొరుటూరి బాలరాజు,గంగాధరి సత్తయ్య,కొరుటూరి నరసింహులు,కట్కూరి సిద్ధులు, గంగాధరి సాయి కిరణ్,తాడూరి భాస్కర్,కొరుటూరి ఉపేందర్, గంగాధరి మహేందర్,గ్రామ అధ్యక్షులు గంగాధరి పరమేష్, శనిగరం రవీందర్,తాడూరి గణేష్,నిడిగొండ ఆంజనేయులు, గంగాధరి శ్రీనివాస్,కట్కూరి బాలస్వామి, కొరుటూరి శ్రీనివాస్, కట్కూరి రవి,తేరాల సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పథకం పనులు పరిశీలన

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలో జల సంచాయి జన బగీరద సెంట్రల్ టీం సభ్యులు ఏ నవనీతు,రాచి గార్గ్,ప్రతిప కోర్ డే, లు ఉపాధి హామీ పథకంలో పనిచేసినటువంటి చాపల కుంట నిర్మాణము పని చెక్ డ్యాం నిర్మాణం పని పరిశీలించి మాట్లాడారు . ఈ సందర్భంగా వామాట్లాడుతూ చేపట్టిన పనులు భూగర్భ జలాలు పెంపొందించడం తో పాటు జీవనోపాదుల పెంపొందించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపీడి నరసింహారావు, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఈసీ మల్లేష్, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్లు శివ శంకర్, వెంకటరమణ, అలివేలు, నాగరాజు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థిని,విద్యార్థులందరికీ శుభాకాంక్షలు

### సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ మెంబర్ దంతురి మల్లయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 13:** విద్యార్థులందరూ ఏకాగ్రతతో చదివి పరీక్షలు మంచిగా వ్రాయాలని,కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,మీ పాఠశాలలకు,మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటు న్నాను. విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.అలాగే గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బైక్ లిఫ్ట్ అడిగితే ఇవ్వండి.సకాలంలో ఎగ్జామ్ సెంటర్ల దగ్గర విద్యార్థులను దింపి సహకరించండి అని కోరుచున్నాను.విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా మీకు ఏదైనా అత్యవసరం ఉన్న 100 కి తెలుపగలరు.పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందుగా చేరుకోవాలి పరీక్ష రాయడానికి కావలసిన సామాగ్రిని (హాల్ టికెట్ ,పెన్ను, పెన్సిల్, స్కేలు ,రబ్బర్ ,షార్పనర్) కచ్చితంగా తీసుకొని వెళ్ళాలి. ధైర్యంగా ముందడుగు వేసి సాధన, కృషి,పట్టుదల,జిజ్ఞాస ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు.

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత ఉచిత హెల్త్ క్యాంప్

## విద్యార్థులకు విద్యతో పాటు, వారి ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (క్రైమ్ మిర్రర్):** సురారం కాలనీలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో ఉచిత హెల్త్ కేర్ ఫస్ట్ ఎయిడ్ క్యాంప్ ఘనంగా నిర్వహించిన.ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్ర హాస్పిటల్ కు చెందిన డా. జి. ప్రకాష్ , డా. ప్రవీణ్ పాల్గొని విద్యార్థులు,తల్లిదండ్రులకు ఆరోగ్య పరిరక్షణ, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్స్) యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు విద్యార్థులను పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అలాగే మంచి ఆహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి మందులు కూడా అందజేశారు. ఈ వైద్య శిబిరం ఉచితంగా నిర్వహించడం విశేషం అదేవిధంగా ప్రతి విద్యార్థికి ఒక సంవత్సరం పాటు ఉపయోగపడే హెల్త్ కార్డ్ కూడా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ హెల్త్ కార్డ్ ద్వారా విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేసి, వారికి అవసరమైన సమయంలో వైద్య సలహాలు పొందే అవకాశం కల్పించనున్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఈ విధమైన ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్న మొదటి నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కావడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా స్లమ్ ప్రాంతాల్లో నివసించే పిల్లలు వారి తల్లిదండ్రులకు ఇలాంటి వైద్య సేవలు అందడం చాలా అవసరం. ఈ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణ అందుతుందని నేను నమ్ముతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమం భాగంగా ప్రతి వారం హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఏ పాఠశాలకు చెందిన విద్యార్థులైనా వారి తల్లిదండ్రులైనా వచ్చి వైద్య సేవలను పొందేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వారి ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు తమ భవిష్యత్తును విజయవంతంగా నిర్మించుకోగలరు. అందుకే ఈ హెల్త్ కేర్ ఫస్ట్ ఎయిడ్ యూనిట్‌ను ప్రారంభించి ప్రతి వారం హెల్త్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నాం. విద్యార్థులు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్న కాలేజీలో పనిచేస్తున్న మహిళా మీనాక్షికి రావలసిన వేతనాన్ని ఇప్పించిన కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, మార్చి 13 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ లోని వెంకన్న కాలేజీ లో రిసెప్షన్ గా పనిచేస్తున్న మీనాక్షి, గత కొన్ని నెలలు నుంచి పని చేస్తుంది. మీనాక్షి అనే మహిళ కొన్ని అనివార్య కారణాలవల్ల మీనాక్షి కి రావాల్సిన వేతనం రెండు నెలల 20 రోజుల వేతనం మొత్తం 48000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో వెంకన్న కాలేజ్ రిసెప్షన్ లో పని మానేయడం జరిగింది. ఆ మహిళ మీనాక్షికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతేమనకు న్యాయం చేస్తారో అని తోటి మహిళ మిత్రురాల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆఫీస్ వద్దకు వెళ్లి మీనాక్షి కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "చింతల్ లో ఉన్న వెంకన్న కాలేజ్" మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి మీనాక్షి కి రావలసిన వేతనం 48000/- వేల రూపాయలు మొత్తం ఇప్పించాడు. మీనాక్షి మాట్లాడుతూ ,నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


## ముస్లిం మైనార్టీల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది

### ఈద్ కా తుఫాను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 13 (క్రైమ్ మిర్రర్) :** ముస్లిం మైనార్టీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ కా తోఫా కానుకను శుక్రవారం మోతీనగర్ బబ్బుగూడలోని ముస్లిం మహిళలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుత వాతావరణంలో ప్రజల అందరితో కలిసి రంజాన్ ఉత్సవాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, మజీద్ కమిటీ సభ్యులు, ఇమ్రాన్, ఇస్మాయిల్, సలీం, నయీం, బకరం బుచ్చయ్య, సుదాకర్ రెడ్డి, సలీం, రాజేష్, శ్రీను, ఇర్ఫాన్, వసీం, గోపాల్ చౌదరి, కమ్మర్ ఉద్దీన్, ఆనంద్ రెడ్డి, కోటిరెడ్డి, గోపాల్ చౌదరి వెంకటేష్ గౌడ్, షకీర్, రంగప్ప, కురువ రాజు, ప్రసాద్, శివ, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595



# రాజాపేటలో నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజు నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.ఎన్ని మొక్కలు నాటారు. ఎమి మొక్కలు నాటారు, ఎన్ని రోజులు అవుతుంది నాటి అని అడిగారు. నర్సరీ రోజు వచ్చి వాటర్ పోయడం చేస్తుండాలి అన్నారు.అనంతరం మండల కేంద్రంలో అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు.మొక్కలు నాటి వదిలేశారు. సరిగా మైంటైన్ చేయడం లేదు. చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి.చెట్టు చుట్టూ గుంతలు తీసి రోజు వారీగా నీళ్లు పోయాలి. చుట్టూ పిచ్చి మొక్కలు చెత్త లేకుండా శుభ్రం చేయాలి అని ఎఫ్ ఏ పై ఆగ్రహం వ్యక్తం చేసారు.

# ప్రొహిబిట్ లో పెట్టిన ఇళ్లను భూములను తొలగించాలి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పట్టణంలో 22ఎ.ఆక్ట్ 1908.పీఓటీ ఆక్ట్ 1977 ప్రకారం ఇళ్లను, భూములను ప్రొహిబిట్ లో పెట్టినందున అట్టి ఇళ్లను, భూములను ప్రొహిబిట్ నుండి తొలగించాలని ఆలేరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో సంబంధిత బాధితులకు మద్దతుగా ధర్నాలో పాల్గొని బాధితులకు అండగా ఉండి 22ఎ.ఆక్ట్ రద్దు చేసేవరకు ప్రజల తరపున పోరాటం చేస్తామని తెలిపి తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు





**కుత్బుల్లాపూర్, మార్చి 13 (క్రైమ్ మిర్రర్):** రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ ప్యాలెస్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత్ రావు మాట్లాడుతూ రంజాన్ పండుగ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ప్రజలలో మమేకమై పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, వెంకటేశ్వర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, కోశాధికారి శంకర్రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్పీ పరశురాం, పంతం వెంకటేశ్వర్లు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ఘన ప్రారంభం





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పివన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు, ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,ఖమ్మం ప్రజలు మాంగళ్య



షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ:

- ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం అని తెలిపారు.
- మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు. రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9--10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది. ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమంలో డైరక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి


## నల్లచెరువు దగ్గర ప్రజలకు ఉపయోగపడే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

## మున్సిపల్ కమిషనర్ జి. శ్రీజన, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మార్చి 13 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీజన, ఐఏఎస్ ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మర్యాద పూర్వకముగా కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని వినతి పత్రాన్ని అందించారు. అలాగే కూకట్ పల్లి నల్ల చెరువు ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయడం జరిగింది కానీ చెరువు దగ్గర పలు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇందులో భాగంగా మహిళలకు, పురుషులకు, చిన్న పిల్లల పార్కు ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్, యోగ, ఇండోర్ స్టేడియం, పార్కులో 30 బెంచీలు, లైబ్రరీ మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అలాగే రామారావు నగర్ నాలా పనులు చేపట్టడం జరిగింది ఇట్టి నాలాపై సుమారుగా 500 ఫీట్లు పనిచేయవలసిందే కావున నాలాపై స్లాబ్ ఏర్పాటుకి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాల్సిందిగా కోరారు. అలాగే మూసాపేట చౌరస్తా నుండి ఆంజనేయ నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని, బాలానగర్ గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు ఉపయోగపడుతున్న



రాజు కాలనీ కమ్యూనిటీ హాలు ఈఎస్ఐ డిస్పెన్సరీగా కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు అని, స్థానిక పేదల అవసరాల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాలు ను ఈఎస్ఐ కి అప్పగించారు అన్న నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, పండాల సతీష్, మందాడి శ్రీనివాస రావు, సబిహా గౌసుద్దీన్, మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శిల్పా బృందావన్ లో శ్రీ కోదండ రామ స్వామి వారి వార్షికోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మార్చి 13 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని శిల్పా బృందావన్ కాలనీలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి వారి వార్షికోత్సవాన్ని శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రబెల్లి సతీష్ రావు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని వేడుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రుడయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, తూమ్ శ్రావణ్ కుమార్, భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి వార్షికోత్సవని విజయవంతం చేశారు.

# సహకార సంఘాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కొలను శంకర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత కొలను శంకర్ రెడ్డికి రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ గా ప్రకటన వెలువడిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని కొలను శంకర్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేసి రైతు సహకార సంఘాలలో సహకార విభాగాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి సూచనలు చేస్తూ బిజెపి పార్టీని ఆయా రంగాలలో బలోపేతం చేయాలని కోరారని అందుకు అనుకూలంగా తన కార్యచరణ ప్రణాళిక ఉంటుందని కొలను శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గౌరీ శంకర్, సీఎన్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# వెలిమలలో ఘనంగా శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 13:** పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామంలో శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ భూచి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగనాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం అల్మాస్గూడ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఏఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పరిశీలించి, గ్రామస్తులు మరియు పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతుల గదుల నిర్మాణం, విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచేందుకు ఆధునిక బోధన పరికరాల ఏర్పాటు అవసరం ఉందని, ఈ విషయాలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మరియు మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని, పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యాశాఖ కమిటీ మెంబర్ జోషాన శివారెడ్డి తో మాట్లాడడం జరిగిందని వారు కూడా త్వరలోనే సందర్శించి పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 13:** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నెల రోజు పాటు జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 92 పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు విద్యార్థులు సకాలంలో హాజరు కావాలసిందిగా సూచించారు. పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. ప్రజలు పరీక్ష కేంద్రం వద్ద గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు. ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతర ఎవరూ కూడా పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాలలో 200 మీటర్ల దూరం వరకు



ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించడం జరిగిందన్నారు. పరీక్షకు సంభందించి ఎలాంటి అసత్య ప్రచారాలు చేసిన నమ్మరాదని, ప్రత్యేక బందోబస్తు నడుమ పరీక్షలు జరుగుతాయని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులపై జిల్లా పోలీసు కేంద్రం నుండి ప్రత్యేక నిఘా ఉంటుందని హెచ్చరించారు.

# ఆలేరు నుంచి జనగాం వెళ్ళే రోడ్డుకు ఎలక్షన్లలో మరమ్మత్తు చేయిస్తానని హామీ ఇచ్చి నేటికీ పోయలేదు తట్ట మట్టిఇచ్చిన హామీ నిలబెట్టుకోలేరా!

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్ల గూడెం,శివలాల్ తండా,పటేల్ గూడెం,శ్రీనివాస పురం వయా జనగాం పాత రోడ్డు పూర్తిగా గుంతలు పడి రోడ్డు అధ్వాన్నంగా అయింది,శాసన సభ్యులుగా ఎన్నిక అయి నేటికి 27 నెలలు అయింది,ఎలక్షన్స్ సమయంలో ఈ రోడ్డుకు మరమ్మతులు వెంటనే చేయిస్తా అని హామీ ఇచ్చినారు కానీ ఇంత వరకు తట్ట మట్టి పోయాలేదు కదా! రోడ్డు ఎలా ఉందో అలానే ఉంది. ఈ రోడ్ వెంట పోయే వాహన దారులు రోడ్ బాగా లేక ఆక్సిడెంట్ అయి దెబ్బలు తగిలి, హాస్పిటలులో చేరి ఇంకా కోమా లోనే ఉన్నాడు,ఇంకా ఎంత మంది ప్రాణాలు పోతే గాని ఈ రోడ్డు రిపేర్ చేస్తారు. హామీలు ఇస్తారు కానీ కాంగ్రెస్ హామీలు అమలు చేయదు అనే మాట నిజం చేశారు. అలాగే ఇట్టి గుండ్ల గూడెం గేట్ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేస్తా అని ప్రజలుకి హామీ ఇచ్చారు. హామీలు ఇవ్వడంలో మీకు మీరే సాటి రేవంత్ రెడ్డి తర్వాత మీరే హామీలు ఇవ్వడంలో నంబర్ 2. అయ్యా బీర్ల ఐలయ్య ఇక నైనా షో పాలిటిక్స్ మాని ప్రజలకి అవసరం అయిన కనీస రోడ్ మరమ్మతులు,అండర్ పాస్ నిర్మాణం చేయగలరని మా విన్నపం అంటున్న ఆలేరు నుంచి జనగామ వెళ్ళు దారిలో ఉన్న గ్రామాల్లోని ప్రజలు.





## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్,మార్చి13, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం,జై కేసారం గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన 100 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మరమును శుక్రవారం మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో జెకేసారం గ్రామంలోని ఎమ్మెల్యే నిధులచే 100 కే వి ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, విద్యుత్ ఏఈ సతీష్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఎస్సై జగన్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 13(క్రైమ్ మిర్రర్):** రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఎస్సై జగన్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ప్రజలలో మమేకమై పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం సర్పంచ్ లోడె రఘు , కత్తుల లక్ష్మయ్య, మాధగోని జంగయ్య గౌడ్, వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## భారతినగర్ అభివృద్ధిపై అధికారులతో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి చర్చలు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 13:** పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని భారతినగర్ డివిజన్ అభివృద్ధి అంశాలపై మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పలు అధికారులను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆమె సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి



బాంబే కాలనీ రైతు బజార్‌లో దుకాణాల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే భారతినగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పనులను త్వరగా ప్రాసెస్ చేసి సంబంధిత విభాగానికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా హెచ్‌ఎండబ్ల్యూఎస్–ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిసి భారతినగర్ డివిజన్‌లోని ఫెన్సింగ్ ఏరియా, ఎంఐజీ కాలనీ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ పనులు ఆలస్యం కావడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై స్పందించిన అధికారులు సంబంధిత అంశాలను సానుకూలంగా పరిశీలించి పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశంలలో పాల్గొన్న బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలోని కొండాపూర్, ఆత్మకూరు(ఎం)మండలంలోని ఉప్పలపాడు గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల సాకారం అవుతుందని ఆమె పేర్కొన్నారు. పేద ప్రజలు గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన కుటుంబాలకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# ఖమ్మం జిల్లాలో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా దూసుకెళ్తున్న బీసీ సమాజం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.వి కృష్ణారావు





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం నగరంలో శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.వి కృష్ణారావు హాజరై మాట్లాడారు . సమాజంలో బీసీలు అనగా దొక్కబడుతున్నారని ఇప్పటికైనా మేల్కొని బీసీలు అంతా ఐక్యమై రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లేషన్ సభలో ఇచ్చిన హామీ అయిన బీసీ 42% రిజర్వేషన్ ను వెంటనే అమలు చేసి షెడ్యూల్ నైన్ (9) లో పొందుపరిచి చట్టబద్రత కల్పించాలని అలాగే బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ ను ఏర్పాటు చేసి సామాజిక , ఆర్థిక , రాజకీయ , విద్య , వైద్య మరియు ఉద్యోగ రంగాలలో బీసీ అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పడి బీసీ బిడ్డలకు ముందు తరాల భవిష్యత్తును అందించాలని కోరారు . అలాగే మార్చ్ 15న జరిగే ఫీజు పోరు దీక్ష ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మారుతి ఆధ్వర్యంలో 5 మండలాల అధ్యక్షులు నియమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్వర చారి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్,జిల్లా గౌరవ సలహాదారులు పద్మాచారి , జిల్లా ఉపాధ్యక్షులు మక్కల వెంకన్న ,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రాసాల సతీష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి చిన్నం శెట్టి వెంకట రామకృష్ణ,కోశాధికారి గునిగంటి వీరన్న,జిల్లా కార్యదర్శి కుందారపు సుధాకర్ ,ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు వెంకన్న బాబు, సత్తుపల్లి కాంసెన్సీ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు . కొండలరావు సత్తుపల్లి మండలం,మణికంఠ వేంసూరు మండలం ,శీను పెనుబల్లి మండలం,మురళి కల్లూరు మండలం, శ్రీనివాసరావు తల్లాడ మండలం వారిగా ఎన్నుకున్నారు .



## ఘనంగా కుమ్మరి మొల్లమాంబ జయంతి

**కోదాడ మార్చి 13( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో కుమ్మరి కులస్తుల ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పదో వార్డ్ కౌన్సిలర్ మామిడి రామారావు, పలువురు నాయకులు హాజరై మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో “మొల్ల రామాయణం” రచించి తెలుగు భాషకు గొప్ప కీర్తి తీసుకువచ్చారని తెలిపారు. ఆమె సాహిత్యం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మొల్లమాంబ జయంతిని ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించాలని కుమ్మరి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు చలిగంటి రామారావు, పెద్దలు, యువకులు స్థానికులు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి ఒంటి పూట బడులు

### అన్ని పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలి...

### చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు



**చౌటుప్పల్, మార్చి 13, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణలోని అన్ని పాఠశాలల్లో మార్చి 16 నుంచి హాఫ్ డే తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు. మార్చి 15 నుండి ఒంటిపూట బడులు అమలు కావలసి ఉండగా మార్చి 15 ఆదివారం కావడంతో, మార్చి 16 నుంచి ఒంటి పూట బడులు ప్రారంభం కానున్నాయి. విద్యాసంవత్సరం 2025--26 చివరి పని దినమైన ఏప్రిల్ 23 వరకు ఈ హాఫ్‌డే పద్ధతి కొనసాగుతుంది. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు మాట్లాడుతూ... ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం 12:30 గంటలకు అందించనున్నారని తెలిపారు. పరీక్షలకు సిద్ధమవుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని, పరీక్ష కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు పరీక్షల రోజుల్లో మాత్రమే మధ్యాహ్నం 1:00 నుంచి సాయంత్రం 5:00 వరకు పని చేస్తాయని తెలిపారు. మిగతా రోజుల్లో సాధారణంగా హాఫ్‌డే పాఠశాల సమయాలు అమల్లో ఉంటాయన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలలు ప్రభుత్వ ఆదేశానుసారం ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలను రెండు పూటల నిర్వహించినట్లయితే అట్టి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు కిందపడి వృద్ధురాలు మృతి

**మందమర్రి, మార్చి 13 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి పట్టణంలోని రెండో జోన్ ప్రాంతంలో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు గడప తగిలి కిందపడటంతో జక్కనబోయిన లక్ష్మి (80) అనే వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయారు. స్థానిక ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మి తన సొంత ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నారు.మంగళవారం,మార్చి 12 రాత్రి సుమారు 11 గంటల సమయంలో, అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న ఎండి. రసూల్ అనే వ్యక్తిలక్ష్మి ఇంటి గడప వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే ఆయన మృతురాలి కుమారుడు శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని పరిశీలించగా, గడప తగిలి కిందపడటంతో తలకు తీవ్ర గాయమై ఆమె అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.మృతురాలి కుడిచేతిపై ఏదో జంతువు కరిచినట్లుగా గాయాలు ఉన్నాయని కుమారుడు శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్ఐ తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో

## తెలుగు కవిత్రి శ్రీ శ్రీ ఆతుకూరి మెల్లమాంబ విగ్రహావిష్కరణ




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఖమ్మం ట్యాంక్ బండ్ నందు తొలి తెలుగు కవియిత్రి శ్రీ శ్రీ శ్రీ ఆతుకూరి మొల్లమాంబ గారి విగ్రహం ఆవిష్కరణ ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ శ్రీ పూనకోల్లు నీరజ గారు ఆవిష్కరించారు, మరియు కామర్థపు మురళీ గారు మున్సిపల్ కార్పొరేటర్, పద్మ శాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షు లు మొల్లమాంబ గారి జయంతి ఉత్సవాలు ప్రారంబించారు,వారికి ప్రత్యేకంగ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాం. మరియు కులబంధు వులు రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ గారు, రాష్ట్ర కార్యదర్శి దరిపల్లి శ్రీనివాసులు గారు, జిల్లా అధ్యక్షులు కుదురుపాక నర్సయ్య గారు, నగరపాలక అధ్యక్షులు తొర్లికొండ నర్సింహరావు గారు, చనగారపు సత్య నారాయణ గారు,దరిల్లి కల్లావతి గారు,విగ్రహం ధాత కోలిచల బ్రహ్మయ్య – విజయ గార్లు, ఎన్నారై కొలిచలం పూర్ణచంద్రరావు గారికి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేసు కుంటున్నాము, కోలి చలం గీతా గారు, గుమ్మడిధల వెంకట నారాయణ గారు, గారు, స్టీల్ రేరింగ్ దాత కోడూరి లక్ష్మణ్ రావు గారు, గ్రానిట్ ధాత దరిపల్లి కోటయ్య గారు, ఓరుగంటి శేషగిరి గారు, గుమ్మడిదల సుబ్బారావు గారు, గొల్లపల్లి సత్యనారాయణ గారు, దరిపల్లి కిరణ్ –స్వతి గార్లు, తిగుళ్ల రమణ గారు, దండు కృష్ణ గారు,గుండాల సర్వయ్య గారు,చాతరాజు పల్లిశేషగిరి గారు, కోలిపాక నాగమణి గారు, బాడిశ వెంకటేశ్వర్లు, గారు. కాంపాటి హనుమంత రావు గారు,తొర్లి కొండ శ్రీనివాసు గారు,తధి తరులు పాల్గోన్నారు పా ల్ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

## మంచినీటి సమస్యను పరిష్కరించడంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం

### జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్, మార్చ్ 13 (క్రైమ్ మిర్రర్) :** వేసవికాలం ఆరంభంలోనే తాగునీటిని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జగద్గిరి గుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆరోపించారు. జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్ జి కే కాలనీలో గత రెండు నెలల నుండి మంచినీటి సరఫరా చేయడం లేదని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కాలనీవాసులతో కలిసి జగద్గిరిగుట్ట జలమండలి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రోజు విడిచి మూడు గంటల పాటు నిరవధికంగా మంచినీటి సరఫరా చేసి స్థానిక ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తుందని అది కూడా కేవలం ఒక గంట పాటు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలోనే తాగునీటి కొరత ఉంటే ఏప్రిల్, మే మాసంలో పరిస్థితిని అంచనా వేస్తేనే భయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మపురి అంజయ్య, నాయకులు భూపతి రెడ్డి, పరశురాములు వెంకటస్వామి గౌడ్, నరసింహారెడ్డి, హనుమంతు, బ్రహ్మచారి, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేకే పై గనిని సందర్శించిన జిఎం సేఫ్టీ సాయిబాబా



**మందమర్రి టౌన్ మార్చి 13 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియాలోని కేకే ఫై గనిని శుక్రవారం కార్పొరేట్ జి ఎం సేఫ్టీ సాయిబాబా సందర్శించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ తో కూడిన ఉత్పత్తి యాజమాన్యం లక్ష్యమని తెలిపారు. ప్రమాదాలు లేని సింగరేణి ధ్యేయంగా ఉద్యోగులు అధికారులు కలిసికట్టుగా అంకితభావంతో పనిచేయాలన్నారు. యాజమాన్యం రక్షణకే పెద్దపీట వేస్తుందని పనిలో ఏకాగ్రతతో పనిచేయడం ద్వారా ప్రమాదాలు జరగవని పేర్కొన్నారు. కేకే ఫై గానికి రక్షణలో ఉత్పత్తిలో మంచి రికార్డులు కలిగి ఉండాలని ప్రతిరోజు రక్షణ సూత్రాలు పాటిస్తూ పని చేయడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు సంభవించ వని తెలిపారు. ప్రమాదాల నివారణకు అత్యంత సాంకేతికత పరిజ్ఞానంతో కూడిన రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలకు కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని దీనిని సాధించడంతో పాటు ఉత్పత్తి సాధించి రికార్డులు నెలకొల్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శంభూనాథ్ పాండే, బెల్లంపల్లి రీజియన్ జి ఎం సేఫ్టీ రఘుకుమార్, మందమర్రి ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య కేకే వన్ గ్రూప్ ఏజెంట్ రాంబాబు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (క్రైమ్ మిర్రర్):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాంధీనగర్ లోని (రాయల్ ప్యాలెస్ లో ) ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయమైన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ హాజరై రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాసం, ప్రార్థనలు, దానం, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన కాలమని అన్నారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ఇలాంటి ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి పాల్గొనే ఈ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నక్క ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 14-3-2026


# జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సరిపోను వంట గ్యాస్ నిల్వలు ప్రజలు ఎటువంటి ఆందోళన చెందొద్దు జిల్లా కలెక్టర్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** జిల్లాలో సరిపోను గృహావసరాల వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు పౌర సరఫరాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ అమెరికా ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ఈ దిశగా అధికారులు గ్యాస్ డీలర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్యాస్ కొరత ఉందని అవసరం లేకున్నా బుకింగ్ చేసుకో వడం ఆందోళన చెందడం వద్దని అన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుంటాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లకు కొరత లేదని సమావేశం లో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు. ఎల్.పి.జి. గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని అదేవిధంగా ఆసుపత్రులు విద్యాసంస్థలు విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు అంగన్వాడీ లకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు వుండవద్దని తెలిపారు. శుక్రవారం హోటళ్ళు రెస్టారెంట్ లు తనిఖీ చేసి గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 6ఏ కేసులు నమోదు చేసినట్లు 18 సీలండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గృహావసరాల గ్యాస్ దుర్వినియోగం బ్లాక్ మార్కెట్ చేస్తే సహించేది లేదని ఎస్మా యాక్ట్ ప్రకారం చర్యలుంటాయని హెచ్చ రించారు. ఈ సమా వేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య జిల్లా సంక్షేమ అధికారిణి విజేత జిల్లా ఇంచార్జ్ రవాణాధికారి శ్రీనివాసరావు ఆయిల్ సంస్థల ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ సంఘీభావం

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్‌లో పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు స్టైపెండ్ పెంపు కోసం చేపట్టిన దీక్షకు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీసా) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశోధన చేస్తున్న విద్యార్థులు ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మరియు పరిశోధనాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు అందిస్తున్న స్టైపెండ్‌ను గణనీయంగా పెంచాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆర్థిక భారం లేకుండా తమ విద్యను, పరిశోధనను కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ తరఫున డిమాండ్ చేశారు.

## ఆలగడపలో ఉచిత వైద్య శిబిరం



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 13: ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామపంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఆలగడప గ్రామ బాధ్యుడు ఇంద్రపల్లి శ్రీను ప్రారంభించారు. శిబిరంలో ఆరుగురు నిపుణ వైద్యులు పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ (నల్గొండ) డాక్టర్ వేణుగోపాల్, మిర్యాలగూడ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ దీపా, ఆలగడప కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కె. మొయిద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల ఆందోళనలు





**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రెండవ రోజు విద్యార్థుల ఆందోళన కొనసాగింది. విద్యార్థుల ఆందోళనతో యూనివర్సిటీలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ముగ్గురు విద్యార్థులు భవనంపైకి ఎక్కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముగ్గురు విద్యార్థుల ప్రాణాలు పోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. విద్యార్థులతో పోలసులు దురుసుగా ప్రవర్తించారని విద్యార్థులను తోపివేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. న్యాయంగా స్టైఫండ్ పెంచమంటే కాలయాపన చేస్తున్నారని విద్యార్థులు ఆందోళన చేశారు. న్యాయమైన డిమాండ్‌ను అమలు చేయాలని అప్పటి వరకు తమ పోరాటం ఆగదని వ్యక్తం చేశారు. విద్యార్థులను హాస్టల్ గదిలోనే ఎక్కడికక్కడ ఆపివేసి దురుసు ప్రవర్తన తగదని హెచ్చరించారు. పోలీసులు విద్యార్థులకు వార్నింగ్ ఇస్తున్నారనంటూ ఆరోపించారు. పోలీసులతో తమ ఆందోళన తొక్కలని అధికారులు చూస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితిలో ఆందోళన విరమించే ప్రసక్తే లేదని విద్యార్థులు స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి వచ్చి హామీ ఇచేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని వెల్లడించారు. మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్.. రాజేంద్రనగర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు స్టైఫండ్ కోసం చేస్తున్న ఆందోళనకు బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మద్దతు తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# పీఎం కిసాన్ 22వ విడత నిధుల విడుదల

### రైతులకు అండగా మోడీ ప్రభుత్వం

### కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్

గండిపేట(క్రైం మిర్రర్): దేశంలోని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్ తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైతులకు అండగా నిలుస్తూ పీఎం కిసాన్ పథకం ద్వారా 22వ విడత నిధులను నేడు విడుదల చేయడం రైతులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ పథకం వల్ల దేశంలోని కోట్లాది మంది రైతు కుటుంబాలు లాభపడుతున్నాయని ఆయన అన్నారు. ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన సహాయం ఇప్పటికి అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నపథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.





## ప్రమాదవశాత్తు కిందపడి వృద్ధురాలు మృతి:ఎస్సై జి నరేష్

**మందమర్రి మార్చి 13 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలోని రెండవ జోన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న జక్కనబోయిన లక్ష్మి అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు మందమర్రి ఎస్సై జి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలి కుమారుడు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మి మందమర్రిలోని తన సొంత ఇంట్లో ఒంటరిగా నివాసం ఉంటుందని మార్చి 12వ తేదీ రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న ఎండి. రసూల్ అనే వ్యక్తి శ్రీనివాస్‌కు ఫోన్ చేసి లక్ష్మి గడప వద్ద కిందపడి చనిపోయి ఉందని సమాచారం అందించారని అన్నారు. కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించగా ఇంటి గడప తగిలి కింద పడటంతో తలకు గాయమై ఆమె మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుడి చేతిపై ఏదో జంతువు కరిచినట్లుగా గాయాలు ఉన్నాయని కుమారుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారని అన్నారు. మృతురాలికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె అని తెలిపారు. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశామని అన్నారు. మార్చి 12వ తేదీ రాత్రి మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు జరుపుతున్నామని పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### కుస్మసముద్రం గ్రామ సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని కుసుమ సముద్రం గ్రామ సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల యొక్క తాగునీటి దృష్టిలో ఉంచుకొని చెంచు కాలనీలో శుక్రవారం బోరు వేయడం జరిగిందని, అక్కడ పుష్కలంగా నీరు పడడంతో కాలనీవాసులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మాట ఇచ్చిన ప్రకారం గ్రామంలోని సమస్యలను ఒకటొకటిగా తీరుస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ త్యాగ కేశవులు, మాజీ సర్పంచ్ చిన్న మల్కయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పులి వెంకటయ్య,గాదె ప్రసన్న కుమార్, దొంగల చెన్నయ్య, వార్డు సభ్యులు దాసరి ప్రవీణ్, మోత్కూరి శ్రీనివాస్, దొంగల గంగాపురి దొంగల మల్లమ్మ, వడ్ల వెంకన్న, దాసరి జగ్గయ్య, మాదాసు చెన్నయ్య, మాదాసు లాలయ్య, కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి పేదల కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు

### చెల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి పేదల కల నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి అని, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును గ్రామ సర్పంచ్ శకుంతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కావాలంటే అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వంతోనేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీరంపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం వెంకటయ్య, గ్రామ సర్పంచ్ రవి నాయక్, చెల్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నీలం మధు పుట్టినరోజు సందర్భంగా నూతన గీతం విడుదల



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 13:** మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం నాడు ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిసింది. నేడు జరగనున్న ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్ఎంఆర్ యువసేన తెలంగాణ సభ్యుల సౌజన్యంతో ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి ఆలపించిన "అణిచేస్తే ఆగునా ఆత్మగల్ల యుద్ధం" అనే నూతన గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ... ఈ పాట ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఉండటంతో పాటు ప్రజల హృదయాలను హత్తుకునేలా రూపొందించబడిందన్నారు. నీలం మధు రాజకీయ జీవితంలో ఎదురవుతున్న పరిణామాలు, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా గీతం రూపొందించబడిందని తెలిపారు. తన గాత్రంతో పాటకు ప్రాణం పోసిన గాయకుడు నల్గొండ గద్దర్ న...

## రాజేంద్రనగర్‌లో గ్యాస్ కష్టాలు: నిలిచిపోయిన సరఫరా, ఆందోళనలో వినియోగదారులు



**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో గత కొన్ని రోజులుగా గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. బుకింగ్ చేసుకున్నప్పటికీ సిలిండర్లు సకాలంలో అందకపోవడంతో సామాన్య ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలో చింతల్‌మెట్ వద్ద ఉన్న అగ్ని ధ్వచ్ ఇండియన్ గ్యాస్ సర్వీస్ గోదాం వద్ద గురువారం ఉదయం వినియోగదారులు భారీగా తరలివచ్చారు. గ్యాస్ ఎప్పుడు వస్తుందో తెలియక గంటల తరబడి బారులు తీరి వేచి చూస్తున్నారు. ఈ సమస్యపై ఏజెన్సీ ప్రతినిధి కుమార్ గౌడ్ వివరణ ఇస్తూ.. కంపెనీ నుండి గ్యాస్ లోడ్లు రావడంలో జాప్యం జరుగుతోందని, ఆ కారణంగానే స్థానికంగా సరఫరా చేయలేక పోతున్నామని తెలిపారు. కంపెనీ నుండి స్టాక్ ఏ విధంగా అందుతుందో, అదే క్రమంలో వినియోగదారులకు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్యాస్ నిల్వలు లేకపోవడంతో ప్రస్తుతం కొత్త బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఏజెన్సీ యాజమాన్యం వెల్లడించింది. సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే వార్తలను ఆయన ఖండించారు. మేనేజర్లు, సిబ్బంది అంతా ఈ విషయంలో కఠినంగా ఉన్నారని, పారదర్శకంగానే పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ కొరతపై ఇప్పటికే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని, స్టాక్ రాగానే బుకింగ్ చేసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో సిలిండర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు వినియోగదారులు సహకరించాలని ఏజెన్సీ కోరింది.



# గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఘనంగా 'గుణా-2026.

## జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ కల్చరల్ ఫెస్ట్ ప్రారంభం.



**ఇబ్రహీంపట్నం(క్రైమ్ మిర్రర్):** ఇబ్రహీంపట్నంలోని గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్, వేదికగా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో, గుణా జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్, కల్చరల్ ఫెస్ట్ 2026ను శుక్రవారం, అత్యంత వైభవంగా ప్రారంభమైంది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా, ఏర్పాటు చేసిన ఈ వేడుకకు వివిధ కళాశాలల నుండి యూజీ, పీజీ విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాస మూర్తి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు, నూతన ఆలోచనలను పెంపొందించుకోవాలని, మేనేజ్‌మెంట్ రంగంలో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలను, అలవరుచుకోవాలని సూచించారు. ?కన్వీనర్ డా.రవి శంకర్ కుమ్మేట పర్యవేక్షణలో, జరిగిన ఈ ఫెస్ట్ మొదటి రోజున కేస్ స్టడీ, బిజినెస్ క్విజ్, బ్రాండ్ ప్రమోషన్, యంగ్ మేనేజర్, బిజినెస్ న్యూస్ రీడర్ వంటి వైవిధ్యభరితమైన ఫార్మల్ పోటీలను నిర్వహించారు. సంస్థ వైస్ చైర్మన్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ డా.హెచ్.ఎస్. సైనీ, డైరెక్టర్ డా.ఎస్. శ్రీనాథ్ రెడ్డిలు, పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమ విజయంలో కీలక పాత్ర పోషించిన, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు నన్నూరి శ్రీకాంత్ రెడ్డి, సందీప్ రెడ్డితో పాటు ఇతర అధ్యాపక బృందాన్ని, విద్యార్థి వాలంటీర్లను యాజమాన్యం అభినందించింది. రేపు జరగనున్న ఇన్ఫార్మల్ ఈవెంట్స్‌లో కూడా విద్యార్థులు, ఇదే ఉత్సాహంతో పాల్గొని ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# జయశంకర్ అగ్రి వర్సిటీలో దీక్షను విరమించిన విద్యార్థులు

**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**పెంచిన పీజీ - పీహెచ్‌డీ స్టైపెండ్ నిర్ణయానికి త్వరలో ప్రభుత్వ అనుమతి**

**వీసీ హామీతో చల్లారిన ఉద్రిక్తత**



**గండిపేట(క్రైం మిర్రర్):** గత రెండు రోజులుగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కొందరు పీజీ, పీహెచ్‌డీ విద్యార్థినీ, విద్యార్థులు తమకు పెంచిన స్టైపెండ్‌ను గత ఆగస్టు నెల నుండి వెంటనే అమలు చేయాలని నిరవధిక దీక్షకు పూనుకున్న నేపథ్యంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నేడు వ్యవసాయ శాఖామాత్యులు, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గత 15 సంవత్సరాల నుండి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల స్టైపెండ్ పెంచలేదని, గతంలో 2011వ సంవత్సరంలో పెంచిన స్టైపెండే ఈనాటికీ అమలు అవుతుందని, గత ప్రభుత్వం ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వీసీ అల్దాస్ జానయ్య ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో తాను వీసీగా బాధ్యత తీసుకున్న తర్వాత నియమ నిబంధనల ప్రకారం, వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో అమలులో ఉన్న స్టైపెండ్‌ను దృష్టిలో ఉంచుకొని, పీజీ విద్యార్థులకు నెలకు రూ. 12,000 గానూ, పీహెచ్‌డీ విద్యార్థులకు రూ. 15,000 గానూ విశ్వవిద్యాలయ పాలక మండలి ఆమోదించిందని, దానికి సంబంధించిన ప్రతిపాదనను గత ఆగస్టు మాసంలో ప్రభుత్వం అనుమతికి పంపించామని వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు జానయ్య తెలిపారు. ఈ స్టైపెండ్ పెంపుదలకు సంబంధించిన అదనపు నిధులు విశ్వవిద్యాలయ స్వంత వనరుల నుండి సమకూరుస్తామని ఈ ప్రతిపాదనలో ప్రస్తావించినందున, ఈ స్టైపెండ్ పెంపుదల ప్రతిపాదనకు ఆర్థిక శాఖ తన సమ్మతిని తెలియజేయాల్సి ఉందని వీసీ తెలిపారు. ఈ విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో వ్యవసాయ శాఖ నుండి ఈ ప్రతిపాదనకు సంబంధించిన సమ్మతి అతి త్వరలో వస్తుందని వీసీ జానయ్య దీక్షలో ఉన్న విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక మద్దతు ఇస్తున్నారని వీసీ విద్యార్థులకు తెలియజేశారు. గత సంవత్సరం విశ్వవిద్యాలయం అమలు చేసిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' 'గ్రామ-గ్రామానికి నాణ్యమైన విత్తనం' పథకాల్లో విశ్వవిద్యాలయ పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు చురుకుగా పాల్గొని విజయవంతం చేశారని. అదే స్ఫూర్తితో వచ్చే ఏప్రిల్‌లో తిరిగి ప్రారంభించే ఈ కార్యక్రమాలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వీసీ కోరారు. ఉపకులపతి ఇచ్చిన హామీతో విద్యార్థులు తమ రెండు రోజుల నిరవధిక దీక్షను విరమించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.హెచ్. విద్యాసాగర్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ సి.హెచ్. వేణుగోపాల రెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్ మరియు ఇతర అధికారుల సమక్షంలో దీక్షలో ఉన్న విద్యార్థులకు వీసీ మజ్జిగ అందించి దీక్షను విరమింపజేశారు.

# గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై సమీక్ష**

**డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లకు కొరత లేదు: కలెక్టర్ చంద్రశేఖర్**

**ఉగాది నాటికి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు చర్యలు**

**ఎస్ఎస్‌సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 13:** నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని టీఎన్ఆర్ గార్డెన్స్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు అమలు చేయాల్సిన కార్యక్రమాలకు షెడ్యూల్ రూపొందించి పది ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం, ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. మార్చి 6 నుంచి 15 వరకు గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కారంపై కూడా దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఎంపీడీఓలు గ్రామాల వారీగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామసభల్లో వాటిని చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపల్ సమావేశాల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చలు జరగాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని, ఎల్-3 నుంచి ఎల్-1కు మారిన ఇళ్లకు సంబంధించిన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఎస్‌సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఎల్పీజీ గ్యాస్ కొరతపై స్పందిస్తూ జిల్లాలో గృహ వినియోగ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. వాణిజ్య సిలిండర్లకు మాత్రమే కొంత కొరత ఉన్నదని చెప్పారు. ప్రజలు అపోహలు నమ్మవద్దని, దళారుల మాటలకు మోసపోవద్దని సూచించారు. గృహ వినియోగ ఎల్పీజీ కనెక్షన్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించిన 16 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. వాణిజ్యపరంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడలో పేదవర్గాల అభ్యున్నతికి విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వానాకాలం సీజన్‌లో యూరియాను మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అందించేలా చూడాలని సూచించారు. వైటిపిఎస్‌కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరారు. ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. భవిష్యత్తులో మిర్యాలగూడలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి, అదనపు భవనాలు, రహదారులు, డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారం, రింగ్ రోడ్ ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, జిల్లా పరిషత్ సిఇఓ ప్రేంకరణ్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పి. శ్రీనివాస్, డిఆర్డిఓ వై. శేఖర్ రెడ్డి, డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు, మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ జి. శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.